నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,1 జూలై 2024

నేడు రూ.16 కోట్లు పింఛన్లు పంపిణీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సోమవారం సామాజిక పింఛన్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. నియోజకవర్గం పరిధిలోని ఆత్రేయపురం, కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు, మండలాల్లో సుమారు 40,000 మంది లబ్ధిదారులకు రూ.16 కోట్లు పింఛన్లును సచివాలయ సిబ్బంది ఇంటింటికి పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామ సచివాలయలకు చెందిన 800 మంది సిబ్బంది ఉదయం 6 గంటల నుంచి పింఛన్లను ఇంటింటికి అందించే విధంగా ఆయా మండలాల ఎంపీడీవోలు ఇప్పటికే సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కొత్తపేట మండలంలో ఎమ్మెల్యే బండారు సత్యనందరావు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అన్ని గ్రామాల్లోనూ టీడీపీ, జెనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు పిలుపునిచ్చారు. ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామలలో 9,850 మంది లబ్ధిదారులకు సుమారు 4 కోట్ల రూపాయలు సచివాలయ సిబ్బంది ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు తెలిపారు. మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సూచించారు.

డిప్యూటీ సీఎం హోదాలో

తొలిసారి జిల్లాకు పవన్ కళ్యాణ్

- ఆహ్వానం పలకడానికి లక్షల్లో ప్రజలు

పిఠాపురం/యూ.కొత్తపల్లి,మేజర్న్యూస్ :

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పరిశీలించారు. జిల్లాలో రాష్ట్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సిఏం కే.పవన్ కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూరాడపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గొల్లప్రోలు హైవే పక్కన ఏర్పాటుచేసిన హెలిప్యాడ్,సభా ప్రాంతాన్ని పరిశీలించి,అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు.పిఠాపురం శాసన సభ్యులుగా ఎన్నికైన కె పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. సభా వేధిక వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యటనలో జిల్లాకలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి,రోడ్డుభవనాలశాఖ సూపరింటెం డెంట్ ఇంజనీర్ క్రాంతు, జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండండి

-కాచి చల్లార్చిన నీరు త్రాగాలి -పరిసరాల శుభ్రతే ప్రధానం - ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం
-ఆరోగ్య పరంగా ఏ చిన్నపాటి సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించాలి
-సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)

రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ : డయేరియా వ్యాధి ప్రభలకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, ఈ మేరకు నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం పరిస్థితి చేసుకొని నమోదు కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు.

ఆదివారం నగర పాలక సంస్థ వైద్య విభాగంతో శాసనసభ్యులు వాసు సమీపించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నగరంలో డయేరియా కేసులునమోదు కానప్పటికీ ప్రజలంతా చాలా అప్రమత్తంగా ఉండాలని,ఆరోగ్యంవిషయంలోనిర్లక్ష్యంవహించవద్దని రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డయేరియా వ్యాప్తి చేందకుండా ముందస్తు జాగ్రత్తలపై తీసుకోవాలన్నారు. అవసరం మేరకు అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు,జింక్,ఓఆర్ఎస్ప్యాకెట్స్నుసిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. హెల్త్ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలతో నగరంలోని ప్రతి డివిజన్లోరోజుకు 200 ఇళ్లు చొప్పున సర్వే చేయిస్తున్నామన్నారు. మంచినీటి సరఫరాకుసంబంధించిపైపులీకేజీలు ఏమైనా ఉన్నా...అలాగే ఎవరైనా అనారోగ్యానికి గురైన అనుమానాలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులు ద్వారా సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ డయేరియా పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని... దాని లక్షణాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలంతా ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహించకుండా, ఆరోగ్యం పరంగా ఏ చిన్నపాటి సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిత్యం సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న కుటుంబాల చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలని, డయేరియా కోసం ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేకంగా ఒక వార్డును కేటాయించినట్టు తెలిపారు. విటమిన్ ఎ సిరప్ సేవించాలన్నారు. మరీ ముఖ్యంగా శరీరం డీ హైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రాజమహేంద్రవరం నగరంలో సచివాలయ, నగర పాలక సంస్థ సిబ్బందితో డయేరియా, తాగునీటి అంశాలు సంబంధించినగరంలో ఇంటింటి సర్వే చేస్తున్నట్టు ఎంహెచ్ఓ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే జూల్కె 1వ తేదీ నుంచి ఆగస్టు 31వతేదీవరకూస్టాప్డయేరియా నిర్వహిస్తున్నామని, దానిలోభాగంగా నగరంలోని ప్రతి ఇంటికి ఓఆర్ఎస్లు, జింక్ మందులు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

పులిదిండిలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పులిదిండిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పులిదిండి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో సార్వత్రిక ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ అందిం చిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. శాసన సభ్యులుగా విజయం సాధించి ప్రమాణస్వీకారం అనంతరం మొదటి సారి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు బండారును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల కొరకు చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుమూరి రామలింగరాజు, సీతారామచంద్ర వర్మ, తోట రజిని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి

- పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట,మేజర్న్యూస్ : రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి జరుగుతోంద ని పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుం ఠం పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించగా ముఖ్య అదితిగా ఎమ్మెల్యే రాజప్ప హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని ఇవ్వాలన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులకు మంచి ఆరోగ్యం దోహద పడుతుందనీ తద్వారా చదువులో చురుకుదనం ఏర్పడుతుందన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుల వైకుంఠం సేవలను కొనియాడారు.రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు వైకుంఠం ను దుశ్శాలువా కప్పి,పూల మాలలు వేసి ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమార స్వామి,బలుసు వాసు, బడుగు శ్రీకాంత్, గోలి వెంకట అప్పారావు చౌదరి, నిమ్మకాయల కిరణ్, మున్సిపల్ కమీషనర్ జె.రామారావు, ఏం.ఈ. వో లు వై.శివరామ కృష్ణయ్య, పీ.పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యల పరిష్కారం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెల్పిన ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర పరిశ్రమ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చొరవ చూపడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రీ పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.ఇటీవల పొగాకు రైతులు, వ్యాపారులు అధికారులతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ నిర్వహించిన సమావేశంలో తాను కూడా పాల్గొన్నానని ఈ సందర్భంగా మూడేళ్లకు ఒకసారి రైతుల నమోదు, పెనాల్టీ మినహాయింపు, పొగాకు బోర్డులో సిబ్బందిని పెంచడం, బార్న్ల సమస్యలు తదితర సమస్యలను ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వీటిని సమావేశంలో కూలంకషంగా చర్చించి పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. పొగాకు రైతు ప్రతినిధుల తోపాటు కేంద్రమంత్రిని కలిసి ఈ మేరకు ఆమె వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించి ఈ సమావేశం ఏర్పాటుచేసి పరిష్కార మార్గం చూపినందుకు కేంద్ర మంత్రికి ఎంపీ పురందేదేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు తాను ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఆమె ప్రకటించారు.

కౌన్సిలర్లు అభివృద్ధికి సహకారాన్ని అందించాలి

- పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన కౌన్సిల్ సమావేశానికి పెద్దాపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన అనంతరం మొట్టమొదటి సారిగా కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే చిన రాజప్ప విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె.రామారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికగా మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి దంపతులు,వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్,కౌన్సిల్ అంతా పుష్పగుచ్చాలు,దుస్సాలువాలతో ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు చేయనీయకుండా తనను హింసించారన్నారు.అయినప్పటికీ కౌన్సిల్ పట్ల గౌరవంగానే తాను ఉన్నట్టు స్పష్టం చేశారు.మీరూ గౌరవాన్ని నాపట్ల చూపిస్తే పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయనున్నట్టు ఆయన చెప్పారు.పట్టణానికి పేరు ప్రతిష్టలు కలిగేలా స్టేషన్ సెంటర్లో గడియార స్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించగా వాటిని నిలిపివేయడం దారుణం అన్నారు.ఆ పనులకు గుడా నుంచి నిధులు సమాకూరుస్తున్నట్టు చెప్పారు.ఇంకా పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలుగా డ్రెయిన్ లు,త్రాగునీరు,రహదారులు ప్రధానంగా ఉన్నట్టు చెప్పారు.ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ డ్రైన్ ల రిపేర్లు,నిర్మాణాలను చేపట్టేందుకు అధికారులకు ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు.స్టేషన్ సెంటర్ నుండి రైల్వేగేట్ వరకు ఉన్న మేజర్ డ్రైన్ రిపేర్లకు,పూడిక తీత పనులకు రైల్వే శాఖకు లెటర్ పెట్టడం జరిగిందన్నారు.త్రాగునీటి విషయంలో ప్రస్తుతం అక్కడ డక్కడ డయేరియా కేసులు బయటపడుతున్న తరుణంలో పరిశుభ్రమైన,రక్షిత త్రాగునీటిని ప్రజలకు అందించే విధంగా మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.నీలమ్మ చెరువు అభివృద్ధి పనులను త్వరలో కొనసాగించనున్నట్టు చెప్పారు.పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అయితే అభివృద్ధికి అభ్యంతరం చెప్పవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రజల హక్కులను కాపాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్టు ఆయన చెప్పారు.పార్టీలతో సంబంధం లేకుండా అన్ని విషయాల్లో సామర్లకోట పట్టణాన్ని అభివృద్ధి పరచి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావడంలో కౌన్సిల్ పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే రాజప్ప కోరారు.అలాగే మరో 10 రోజుల్లో స్టేషన్ సెంటర్లో ఉన్న అన్నా క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు.అన్నా క్యాంటీన్లో నడుస్తున్న జగ్గమ్మ గారి పేట పాఠశాలను తాత్కాలికంగా మార్పు చేసినందున ఆ పాఠశాలకు స్థలాన్ని ఏర్పాటు చేసి పాఠశాల భవనాన్ని నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించి అవసరమైన చోట పాఠశాలల నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు అదికారులు,తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి,బడుగు శ్రీకాంత్,బలుసు వాసు,కంటే జగదీష్ మోహన్,గోలి వెంకట అప్పారావు చౌదరి,యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,వల్లూరి దొరబాబు,గోలి సత్తిరాజు,జనసేన నాయకులు సరోదాసు పిట్ట జానకి రామారావు,రాజాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు మండల పరిధిలో సోమవారం ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 14,272 మందికీ 9,60,83,000లు పంపిణి చెయ్యాల్సి ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తెలియ చేశారు. ఆదివారం కొవ్వూరు మండలం తొగుమ్మి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవతో కలిసి పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు పింఛన్లు పంపిణీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలని కోరారు. పెన్షన్ నగదు చెల్లింపులనీ, ముఖ్యమంత్రి లేఖను ప్రతి ఒక్కరికీ అందచేసి రశీదు తీసుకోవాల్సి ఉంటుందని ఆదేశించారు. కొవ్వూరు రూరల్ మండలం లో 10,257 మంది లబ్దిదారులకు రూ.6,82,32,000లు కొవ్వూరు అర్బన్లో 4,015 మంది లబ్దిదారులకు రూ.2,78,51,000 నగదు ఉపసంహరణ చేసి పంపిణీ కి సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం కొవ్వూరు అర్బన్ లో 83 మంది, రూరల్ 160 మంది సిబ్బందిని నియమించామన్నారు. 233 మంది సచివాలయ సిబ్బంది, 10 మంది ఇతర శాఖల సిబ్బందిని నియమించి, మ్యాపింగ్ చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు.

జూలై ఒకటి సోమవారం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా, డివిజన్ మండల కేంద్రాల్లో అర్జీల స్వీకరణ
- జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో అధికారులు హాజరు కావాలి
- కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: జూలై ఒకటి సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం" ద్వారా కలెక్టరేట్లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ " అనేది సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్లైన్, ఇది పౌరులు తమ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేయడానికి అనుమతిస్తుందని, పౌరులు 1902హెల్ప్లైన్కు కాల్ చేయవచ్చునని కలెక్టరు తెలియ చేశారు.ఇందులో వ్యక్తిగత లేదా గృహ-స్థాయి ఫిర్యాదులను నమోదు చేసేందుకు, నమోదిత ఫిర్యాదు యొక్క స్థితి గతులు తెలుసుకోవడం, ప్రభుత్వసేవలు, పథకాల వివరాలపై సమగ్ర సమాచారం తదితం ్అంశాలను పోర్టల్లోఅనుసంధానం చేయనున్న ట్లు ఆమె తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ నందు, అదేవిధంగా డివిజన్, మునిసిపల్ ,మండల స్థాయిలోఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకిఅందుబాటులోఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలియ చేశారు.

జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో కలెక్టరు, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా డివిజన్స్థాయిలో ఆర్డీవో, మునిసి పల్ స్థాయిలో కమిషనర్లు, మండల స్థాయి సంబంధిత అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రెవెన్యూ, మునిసిపల్, మండల కేంద్రంలో అర్జీలు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు.కావున జిల్లా ప్రజలుఈవిషయాన్నిగమనించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే అధికారులకి మీ అర్జిలను అందచేయాలని పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అందరూ పాల్గొనండి

– బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు

అల్లవరం, మేజర్‌న్యూస్ : జులై 1వ తేదీన పింఛన్ల పంపిణీ చేయనున్న నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్లదొరబాబు ఒకప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్లపంపిణీలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు అందరూ విధిగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక

– 9.30కి డయల్ యువర్ కమిషనర్

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. స్థానిక శారదా దేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు.

అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

జిల్లాలో 2,44,302 మంది లబ్ధిదారులకు జూలై 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

– రూ.165.13 కోట్ల నగదు ఇంటింటి పంపిణీకి ఏర్పాట్లు

– నిడదవోలు నియోజకవర్గంలో 35,817 మంది లబ్ధిదారులకు 24 కోట్ల 18 లక్షల పంపిణీ

– గత ప్రభుత్వ నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యం వలన పోలవరం ప్రాజెక్ట్ అభివృద్ధి జరగలేదు

– రాష్ట్రంలోను, జిల్లాలోను టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా

– రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు,మేజర్‌న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జూలై 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి నెలకు వెయ్యి చొప్పున పెంచిన 3 వేలు కలుపుకొని జూలై మాసంలో అందించే 4 వేలతో మొత్తం రు.7 వేల రూపాయల లబ్ధిదారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దనే అందించడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణం యర్నగూడెం రోడ్డులో గల ఆనంద్. ఇన్ హొటల్ సమావేశ మందిరంలోమంత్రికందులదుర్గేష్ పాత్రికేయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జూలై ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు రు.3 వేలు కలుపుకొని జూలై మాసంలో అందించే 4 వేలతో మొత్తం రు.7 వేల రూపాయల లబ్ధిదారులకు జూలై 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దనే అందించడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పెన్షన్లు జులై 1వ తేదీనే నూరు శాతం అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఏవైనా కొన్ని మిగిలితే మరుసటి రోజు అందిస్తామని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు(వికలాంగులు) గతంలో రు. 3 వేల నుంచి రు. 6 వేలు చేసామన్నారు. పెంచిన పెన్షన్లతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ జిల్లాలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మంత్రిగా తాను నిడదవోలు నియోజకవర్గం గోపవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు అవుతానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరమైన అంశాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే పోలవరం అంశానికి సంబంధించి శ్వేత పత్రాన్ని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందే రైతులకు అందించవలసిన ఆర్థిక సహాయాన్ని అందజేయలేదని తెలిపారు. రైతు సంక్షేమాన్ని కాంక్షించే ఈ ప్రభుత్వం త్వరలో రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఇప్పటికేఈఅంశంపైక్యాబినెట్‌లోచర్చించడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం, స్పష్టమైన అవగాహన లేకపోవడంతో పోలవరం ప్రాజెక్టు అభివృద్ధికినోచుకోలేదనిమంత్రిస్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతల చేపట్టిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టునుపరిశీలించారు.ఎక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి ప్రాజెక్ట్ పనులు వేగవంతంచేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక నిపుణులబృందంపరిశీలించేందుకుఏర్పాట్లునుప్రభుత్వం చేస్తుందన్నారు. 2029 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. నిడదవోలు పట్టణంలో ఉన్న సామాజిక ఆసుపత్రిని ప్రస్తుతం ఉన్న 30 పడకలు నుంచి 100 పడకలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శితో సంప్రదించమన్నారు. గోదావరి జలాలు ద్వారా నిడదవోలు పట్టణానికి తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా తనచర్యలుచేపడతామన్నారు. నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్స్ అభివృద్ధిపై ఇప్పటికే సంబంధిత మంత్రులతో చర్చించినట్లు మంత్రి తెలిపారు.

–పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా.. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయని ఆదిశగా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో దేశంలో ఏఏ ప్రాంతాలు టూరిజంలో బాగా అభివృద్ధి చెందాయో అక్కడ ఉన్న పరిస్థితులు అవగాహనచేసుకుని మన ప్రాంతంలో ఆదిశగా టూరిజాన్ని అభివృద్ధి చేస్తామనిప్రభుత్వానికిఆదాయంకూడా సమకూర్తుందన్నారు .జిల్లాలోఈ మధ్యనే పాపికొండల విహారయాత్ర ప్రారంభమైం దని పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేఫ్టీ మెజర్ ఉండే విధంగా చర్యలు చేపడుతామని ఆదిశగా నేడు పాపికొండలు ప్రాంతాన్ని పరిశీలించెందుకు వెళుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన నిధులు గత ప్రభుత్వం వేరే కార్యక్రమాలకి మళ్లించడం వలన పథకం కార్యచరణ లక్ష్యం విఘాతం కలిగిందన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో మూడు రోజులు పాటు పర్యటించనున్నట్లు మంత్రితెలిపారు. జూలై1వ తేదీన గొల్లప్రోలలో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొంటారని, రెండవ తేదీ పంచాయతీరాజ్, ఇరిగేషన్,అటవీ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి అంశాలపై కాకినాడలోఅధికారులతో సమీక్ష సమావేశం, మూడవ తేదీ ఉప్పాడ కొత్తపల్లి తీర ప్రాంతాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిశీలిస్తారని మంత్రి తెలిపారు. మీడియా సమావేశంలో స్థానిక నాయకులు కొమ్మిన వెంకటేశ్వరరావు, బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంచాలు బహూకరణ

అమలాపురం, మేజర్ న్యూస్ : అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కరాటం జగదీష్, శేషు నాగలక్ష్మి దంపతులు సోదరుడు కరాటం ఫణి చంద్రశేఖర్ జ్ఞాపకార్థం భీమనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సుమారు 150 కంచాలు, సుమారు ఏడు వేల ఐదు వందల రూపాయలు ఖరీదుతో స్వచ్ఛందంగా కంచాలు అందించారు. ఈ కార్యక్రమంలో సేవారత్న నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్, ఎం.పి.టి.సి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రత్నకుమారి, కరాటం ప్రసాద్, హెచ్.ఎం.ఎన్. సత్యనారాయణ, కామన మధు, నాగిరెడ్డి లక్ష్మణరావు, అడబాల సాయికృష్ణ, కే.రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు. దాతలు కరాటం జగదీష్, నాగలక్ష్మి దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా ప్రజాప్రతినిధితో సన్మానించారు.

మీ అందరి ఆదరాభిమానాలు నేను ఎన్నటికీ మరువలేను : ఎమ్మెల్యే శిరీష దేవి

– తంటికొండ పంచాయితీ గ్రామాలలో ఎమ్మెల్యే దంపతులకుఘన సన్మానం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఈ ప్రాంత బిడ్డగా మీ అందరూ నన్ను ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటేసిమెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీ అందరి ఆదరాభిమానాలు ప్రేమానురాగాలు ఎన్నటికీ మరువలేనని మీ అందరి ప్రేమకు రుణపడి ఉంటానని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని తంటికొండ పంచాయతీలోని తంటికొండ, గింజర్తి గ్రామాలలో బహిరంగ సభలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. అలానే వట్టి గడ్డ, ఎర్రం పాడు, తంటికొండ, గింజర్తి గ్రామంలో ఎమ్మెల్యే శిరీష దేవి, భాస్కర్ దంపతులకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఆగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన తంటికొండ, గింజర్తి గ్రామ సభల్లో అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొంగర సావిత్రి, ఉపాధ్యాయులు రాజబ్బాయి, చిట్టి నీడి రమణ, సింహాచలం, చిన్నబ్బాయి, అడ్వకేట్ పర్షిక ప్రకాశరావు దొర, కొంగర నాగరాజు అధిక సంఖ్యలో గ్రామస్తులు, యువకులున్నారు.

ప్రధాని మోడీ మనసులో మాట కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రతి నెల చివరి ఆదివారం జరిగే ప్రధాని నరేంద్ర మోడీ మనసులో మాట కార్యక్రమం ఏలేశ్వరం పట్టణం బాలాజీ సెంటర్ వద్ద బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా వీక్షించడం జరిగింది. ఎన్నికల దృష్ట్యా 3 నెలలుగా నిలిచి పోయిన మన్‌కి బాత్ దూరదర్శన్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో మమేకమై మోడీ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ టౌన్ అధ్యక్షులు రెడ్డి లోవరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బీజేపీ నాయకులు కొల్లా శ్రీనివాస్, గట్టిమ్ వెంకట రమణ,వెలుగూరి హరే రామ,విజయ కుమార్,ఆర్ కృష్ణారావు, త్రినాథ్,ఆర్ వరలక్ష్మి,వాగు రమేష్,పైలా అయ్యప్ప,కర్రోతు జానకి రామయ్య,సీతారాం,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు డిగ్రీ కాలేజీ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో జంగారెడ్డిగూడెం వద్ద శ్రీనివాసపురం కు చెందిన డి. ఎస్. వి జోగినాదం(35) మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం జోగినాదం శనివారం నాడు కారులో రాజమండ్రి వెళ్లి తిరిగి శ్రీనివాసపురం వెళుతుండగా డిగ్రీ కాలేజీ సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను ఢీకొనడంతో కారు బోల్తా పడి జోగినాదం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు జోగినాదం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారని తెలిపారు. తండ్రి రామ సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వి. జగదీశ్వరరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తాతా – మనవడు మృతి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు మండలం ఆరికరేవుల గ్రామం గోదావరి గట్టుపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాతా–మనవడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణ పోలీసుల అందించిన వివరాల ప్రకారం కొవ్వూరు ఒకటో వార్డు శ్రీరామ కాలనీకి చెందిన మాసా వీర్రాజు(55) కుమారదేవం గ్రామానికి చెందిన పాముల ధనుష్ (12) కుమారదేం గ్రామం నుండి మోటార్ సైకిల్ పై కొవ్వూరు వస్తుండగా ఆరికరేవుల వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో తాతా–మనవడు అక్కడకక్కడే మృతి చెందారని అన్నారు. వీర్రాజు కుమారదేవంలోని తన కూతురు ఇంటికి వెళ్లి మనవడ్ని తీసుకొస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. అల్లుడు సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సిఐ వి. జగదీశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిజమైన ప్రజా సంక్షేమం అందించే కూటమి ప్రభుత్వమే

– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

– జులై ఒకటో తేదీన పండగ వాతావరణం సామాజిక పెన్షన్లు పంపిణీ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని అందించగల నిజమైన ప్రభుత్వం ఏర్పడిందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమం అంటే మాదే అంటూ గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వానికి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్నార్తులను ఆదుకునేందుకు 3000 రూపాయలు ఉన్న వృద్ధాప్య పింఛన్, ఒంటరి మహిళ పింఛన్, ఇలా అనేక సామాజిక పింఛలను 4000 చేయటమే కాకుండా గత మూడు నెలల కాలం నుంచి పెంచి ఈరోజు 7000 అందించడం జరుగుతుందని అదేవిధంగా దివ్యాంగులకు 6000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15000, కిడ్నీ, గుండె సంబంధిత అనేక రోగాలకు అందించే 5000 రూపాయలు పెన్షన్ 10000 పెంచి అందిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పుడు 30 రూపాయలతో ప్రారంభమైన ఈ పెన్షన్ కార్యక్రమం చంద్రబాబు 75, రాజశేఖర్ రెడ్డి 200 చంద్రబాబు 1000 మళ్లీ 2000 చేశారని కానీ జగన్ మోహన్ రెడ్డి 3000 పెంచుతానని ఐదు సంవత్సరాల కాలం లో పెంచారని కానీ చంద్రబాబు మాట ప్రకారం గత ఏప్రిల్ లో ప్రకటించిన పెన్షన్ డబ్బులను ఆ మూడు నెలలు ఇప్పుడు పెంచిన 4000 కలిపి 7000 అందించడం పేదవారిపై ఆయనకున్న చిత్తశుద్ధి అర్థమవుతుందని రేపు ఒకటో తేదీన సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, గాజింగం సత్తిబాబు, కంచుమర్తి రాఘవ, బద్ది సురేష్,సూరిశెట్టి వెంకట శివ, పిల్లచంటిబాబు, బోండా రాజేష్, సాంబతుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఈవోకు సత్కారం

కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : దేవాదాయ శాఖలో 40 సంవత్సరాలు పాటు సుదీర్ఘ సేవలు అందించి నీతి నిజాయితీగల అధికారిగా పుట్టకొండ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి చీమలకొండ వెంకటరమణమూర్తి గుర్తింపు పొందారు. ఆదివారం ఆయన పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు స్థానిక పైండా కళ్యాణమండపంలో జరిగిన ఈ సత్కర కార్యక్రమానికి ఆ శాఖ డిప్యూటీ కమిషన్ మేడేపల్లి విజయరాజు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ డి.నాగమల్లేశ్వరరావు, రాజమండ్రి గౌతమి జీవ కారుణ్య సంఘం సహాయ కమిషనర్ వి.పల్లంరాజు,ఆశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రమణమూర్తి ఈవోగా పనిచేస్తూ అర్చకులు విధులకు రానప్పుడు ఆయనే అర్చకత్వం కూడా నిర్వహించి ఆదర్శంగా నిలిచారని వక్తలు కొనియాడారు. ఇలాంటి అధికారి పదవి విరమణ చేయడం వల్ల దేవాదాయ శాఖ నిజాయితీగల అధికారి సర్వీస్ లేకుండా జరిగింది అన్నారు. రమణమూర్తిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలి అన్నారు. ఆయనను కాకినాడ, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ఈవోలు, అర్చకులు, వేద పండితులు ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభకి డిసీ కార్యాలయ సూపరిండెంట్లు సుబ్రహ్మణ్యం, కే.నాగేశ్వరరావు, కాకినాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వడ్డి పనింద్ర కుమార్, ఈఓ లు టి.వి.సూర్యనారాయణ, సూర్యనారాయణరాజు, కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఉండవల్లి వీర్రాజు చౌదరి, బిక్కిన వెంకటరాయ చౌదరి, కాళ్లకూరి సుబ్రహ్మణ్యం, ఎం.మురళీ వీరభద్రరావు, వడ్డాది సత్తిబాబు, తిరుమల రవితేజ, కృష్ణారెడ్డి, పి.కె.లక్ష్మణరావు, జె.సత్యనారాయణ, ఈఈ తోట దుర్గేష్ కుమార్, డీఈ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. పదవీ విరమణ చేస్తున్న రమణమూర్తి దంపతులకు కనివిని ఎరిగిన రీతిలో పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం రమణమూర్తి మాట్లాడుతూ తన సర్వీసులో ఇంతమంది ఆత్మీయులను స్నేహితులుగా చేసుకున్నందుకు గర్వంగా ఉంది అన్నారు. అర్చకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనాథ శవానికి 'కోవిడ్ సైనిక్ టీం' అంత్యక్రియలు

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : మానవత్వంతో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన 'కోవిడ్ సైనిక్ టీం సభ్యులను గ్రామస్తులు అభినందించారు. రంపచోడవరం గ్రామంలో గత కొన్నేళ్లుగా భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న సత్తిబాబు (డిస్పోజల్ సత్తి) ఆదివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వినాయకుడి గుడి వద్ద మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కోవిడ్ సైనిక్ టీం ముందుకు వచ్చి అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి పూనుకున్నారు. అంత్యక్రియలు జరుపడానికి మసీద్ కమిటీ అధ్యక్షులు గౌస్ తనవంతు సహాయం అందించగా, రంపచోడవరం పంచాయతీ సిబ్బంది సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీం సభ్యులు నాగబాబు, మున్నా, పీరు సాహెబ్, అద్దంకి వెంకటేశ్వరరావు, టీ స్టాల్ భద్రం కు స్థానికులు అభినందనలు తెలిపారు.ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా మేము ఉన్నాం అంటూ ముందుకు వచ్చి సాయం చేసే నాగబాబు టీమ్ సేవలను పలువురు మెచ్చుకున్నారు. కాగా చనిపోయిన సత్తిబాబుకి కోవిడ్ సైనిక్ టీం సభ్యులు నాగబాబునిత్యం ఆహారం అందించేవారు. రంపచోడవరంలో ఎందరో అభాగ్యులకు క్రమం తప్పకుండా ఆహారంఅందించడం విశేషం. కరోనాసమయంలో రక్తసంబంధికులే పట్టించుకోక పోయినా నాగబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోవిడ్ సైనిక్ టీమ్ ప్రాణాలను సైతంలెక్క చేయకుండా కరోనా వల్ల మరణించిన అనేక మృత దేహాలకు అంత్యక్రియలు నిర్వహించి గ్రామస్తుల అభినందనలు అందుకున్నారు.

మార్గదర్శకాల మేరకు భద్రతా పెన్షన్లు పంపిణీ

– జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ స్పష్టం

చాగల్లు,మేజర్‌న్యూస్ : సోమవారం ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతాపింఛన్లుమార్గదర్శకాలుమేరకు పంపిణి చెయ్యాల్సి ఉంటుందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ స్పష్టం చేశారు.ఆదివారం చాగల్లు మండలం చాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవతో కలిసి పిడివోల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వంనిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు పింఛన్లు పంపిణీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధంగాఉండాలని కోరారు.చాగల్లు మండలంలో 9,503 మంది లబ్దిదారులకురూ.6,34,69,500లు నగదు ఉపసంహరణచేసి సిద్ధంచేశామన్నారు.ఇందుకోసం159మందిసిబ్బందిని నియమించామన్నారు. 145 మంది సచివాలయం సిబ్బంది,14 ఇతర శాఖల సిబ్బందినినియమించి,మ్యాపింగ్‌చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థులకు భౌతిక శాస్త్రంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పదవ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలోని రసాయన సమీకరణాలు, రకాలుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠ్యాశాలలో ఉన్న రసాయన సంయోగం, రసాయన వియోగం, రసాయన స్థానభ్రంశం, రసాయన ధ్వంధ్వ స్థానభ్రంశం, ఆక్సీకరణం, రేడిక్షన్, తటస్థీకరణం వంటి ప్రయోగాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్, పెద్దాపురం, సామర్లకోటకు చెందిన విద్యార్థులు,చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, మణికంఠ, పూజిత, సూర్యశ్రీ, సాయి, కూనిరెడ్డి పవన్, రేణుక, నేహ, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి విశాఖపట్టణంకు చెందిన కర్రి ఊగంటేశ్వరరావు, గుణవతి దంపతులు రూ.లక్ష; రాజమండ్రికి చెందిన చిట్రెడ్డి రవితేజ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.10,116లు; రావులపాలెంకు చెందిన జిత్తుగ సంతోష్ మౌళి కుటుంబ సభ్యులు రూ.10,116 లు; ముమ్మిడివరంకు చెందిన చెల్లూరి నాగరామలింగాచారి కుటుంబ సభ్యులు రూ.10 వేలు; రాజమండ్రికి చెందిన వల్లు ఈశ్వర శ్రీనాథ కుటుంబ సభ్యులు రూ.10వేలు విరాళంగాఅందించారు. వీరికిఆలయఅర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్,సిబ్బందిస్వామివారి చిత్రపటం అందించారు.

యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో మన్‌కీ బాత్ కార్యక్రమం

అల్లవరం, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ అమలాపురం పార్లమెంటు జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆఫీసులో మన్‌కీ బాత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు, మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు చిట్టూరి రాజేశ్వరి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు దూరి రాజేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్తి కస్తూరి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జగతా శాంతి, అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి కట్ట నారాయణమూర్తి, అమలాపురం మండలం ఉపాధ్యక్షుడు సిలకమర్రి సాగర్, పౌలూరి వెంకట్, చిట్టూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో డయేరియా నియంత్రణ లక్ష్యంగా

అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లాలో ఏ ఒక్క డయేరియా కేసు నమోదు కాకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి
- రంగంపేట మండలం అచ్యుతాపురం గ్రామాన్ని సందర్శించి డయేరియా నియంత్రణపై అధికారులు ఆదేశాలు జారీ
- ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిరోజు తాగునీటి శాంపిల్స్ పరీక్షలు నిర్వహించాలి
- జిల్లాలో మెరుగైన శానిటేషన్ లక్ష్యంగా పంచాయతీ, పురపాలక సంఘం అధికారులు పనిచేయాలి
- 5 సంవత్సరాలలోపు పిల్లల ఆరోగ్యం పట్ల తగినంత జాగ్రత్త వహించాలి
- డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రంగంపేట,మేజర్‌న్యూస్ :జిల్లాలోడయేరియా నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం రంగంపేట మండలం ఈలకొలను శివారు అచ్యుతాపురం గ్రామాన్ని కలెక్టర్ పి. ప్రశాంతి వైద్యాధికారులు, ఇతర సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డయేరియా కేసులు నమోదు కాకుండా నియంత్రణే లక్ష్యంగా సమన్వయ శాఖల అధికారులు పనిచేయాలని ఆ దిశగా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈసందర్భంగాకలెక్టర్ఇటీవలిఅచ్యుతాపురంలో డయేరియా వ్యాధి బారిన పడికోలుకున్నవారిఇంటికివెళ్లి పరామర్శించారు. వీరికిసకాలంలోమందులుఅందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినిఆదేశించారు. అనంతరం అచ్యుతాపురం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఆవరణ పరిశరాలను, అంగన్వాడి కేంద్రాన్ని, గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్, మంచినీటి పైప్ లైన్లు ను కలెక్టర్ పరిశీలించారు. క్రమం తప్పకుండాపంచాయతీఅధికారులు త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. అచ్యుతాపురం చుట్టుపక్కల 6 గ్రామాల్లో త్రాగునీటి శాంపిల్స్‌ను తీసుకొని పరీక్షలు నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, గ్రామాల్లో డ్రైనేజీ పారుదల, మెరుగైన శానిటేషన్ చేసే విధంగా పంచాయితీఅధికారులకుప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో మరో వారం రోజులు పాటు మెడికల్ క్యాంపు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు.వ్యాధి రాకుండా నివారణ చర్యలు ప్రధానమని, జిల్లాలో ఎవరూ డయేరియాబారిన పడకుండా " స్టాప్ డయేరియా కాంపెయిన్" ద్వారా జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో డయేరియా ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు.జిల్లాలోని గ్రామ/పట్టణ ప్రాంతాలలోని అన్ని మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయాలన్నారు. త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేసేఓవర్‌హెడ్‌ట్యాంకులనుక్లోరినేషన్‌తోశుభ్రం చేయాలన్నారు. అన్ని ప్రభుత్వఆసుపత్రులలోడయేరియా మందులతోపాటు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సిద్ధం ఉంచాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు,పరిసరాలపరిశుభ్రతకూడాపాటించాలన్నారు. డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రతించాలని, ముఖ్యంగా 5 సంవత్సరాలలోపుపిల్లల ఆరోగ్యంపట్లతగినంత జాగ్రత్త వహించాలని, డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలన్నారు. జులై, 1వ తేదీ నుండి ఆగష్టు, 31 వతేదీ వరకు " నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమం ద్వారా ప్రజలకు డయేరియా నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లావైద్యఆరోగ్యశాఖఅధికారిడా.కె. వెంకటేశ్వరరావు, ఆర్డీవో ఏచైత్ర వర్షిని, జిల్లా సర్వేలనుఅధికారిడాక్టర్ రాజీవ్, రంగంపేట తాసిల్దార్ లతీఫ్ పాషాఎంపీడీవో బి. శ్రీరామరాజు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వేణు శ్రీలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన యువ నాయకుడు యనమల రాజేష్

తొండంగి, మేజర్ న్యూస్ : తొండంగి మండలం ఏ కొత్తపెల్లి గ్రామంలో తుని నియోజకవర్గ యువ నేత యనమల రాజేష్ రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు ఆర్థికంగా ఎదుగుదలకు టిడిపి ప్రభుత్వం రైతులకు ఎన్నో రకాలైన సంక్షేమ పథకాలు రూపొందించిందని రైతు సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కూటమి ప్రభుత్వంతో ప్రజలు ఆర్థిక పురోగతి సంతరించుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి రాజా, నేమాల గోవిందు, నామాల శ్రీను ,సంగిశెట్టి రమేష్, వనపర్తి చిట్టిబాబు, అన్నందేవుల చిన్న, ముత్తా గణేష్ , మొయ్యేటి తారకేశ్వరరావు, కొంజర్ల గోవిందు, కందా మురళీ ,గెద్దాడ దుర్గ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీకి సిబ్బంది సిద్ధం

- కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లాలో 2,44,302 మంది లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ కోసం 4,092 మంది సిబ్బందిని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఆదివారం పెన్షన్ పంపిణీపై అధికారులకి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, జిల్లా వ్యాప్తంగా 2,44,302 మందికి రూ.165 కోట్ల 13 లక్షల 29 వేల ఐదు వందల ను పంపిణీ చేసేందుకు శనివారము బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణ చేసినట్లు తెలిపారు. ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసేందుకు 4,092 మంది సిబ్బందిని నియమించామని, ఇందులో 3,905 మంది సచివాలయ సిబ్బంది, 187 మంది ఇతర శాఖల సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు పింఛన్లు పంపిణీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఉదయం 5 గంటలకి సన్నద్ధంగా ఉండాలని కోరారు. పెన్షన్ నగదు చెల్లింపులనీ చేసే సమయంలో ముఖ్యమంత్రి లేఖను ప్రతి ఒక్కరికీ అందచేసి , నగదు ముట్టినట్లు రశీదు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ చేసే వ్యక్తి ఆధార్ బేస్డ్ విధానంలో పింఛన్లు నగదు ఇంటింటికి వెళ్లి అందచేయాలని పేర్కొన్నారు.

క్షేత్ర స్థాయిలో రంగంపేట మండలం ఈలకొలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ పంపిణీ చేసే పి డి వో లతో కలెక్టర్ పి ప్రశాంతి పంపిణీ చేసే ప్రక్రియ, అందుకు వారు తీసుకుంటున్న చర్యలనీ అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా సిబ్బంది, లబ్దిదారులు, పంపిణీ చేసే సొమ్ము

అనపర్తి 144 మంది సిబ్బంది / 10439 మంది లబ్దిదారులు / రూ.6,99,57,500
బిక్కవోలు 151 / 10786 / రూ.7,14,02,000
రంగంపేట 148 / 9035 / రూ.6,08,33,000
దేవరపల్లి 178 / 11171 / రూ.7,58,86,000
గోపాలపురం 132 / 9,238 / రూ.6,30,14,500
నల్లజర్ల 186 / 11649 / రూ.7,91,24,500
గోకవరం 132 / 10701 / రూ.7,20,87,500
చాగల్లు 159 / 9,503 / రూ.6,34,69,500
కొవ్వూరు 160 / 10257 / రూ.6,82,32,000
కొవ్వూరు అర్బన్ 83 / 4,015 /రూ.2,78,51,000
తాళ్లపూడి 131 / 7941 / రూ.5,38,79,500
నిడదవోలు 175 / 10,551 / రూ.7,05,80,000
నిడదవోలు అర్బన్ 104 / 4334 / రూ.2,99,97,000
పెరవలి 208 / 10420 / రూ.6,95,34,000
ఉండ్రాజవరం 134 / 10512 / రూ.7,17,06,500
రాజమండ్రీ అర్బన్ 681 / 29,436 / రూ.20,24,48,000
రాజమండ్రి రూరల్ 261 / 19,862 / రూ.13,58,52,000
కడియం 243 / 12,144 / రూ.8,20,43,500
కోరుకొండ 225 / 12,474 / రూ.8,44,73,000
రాజానగరం 287 / 15564 / రూ.10,43,00,000
సీతానగరం 146 / 11,739 / రూ.7,79,41,500
ఆర్ట్ పెన్షన్ 25310 మందికి రూ.1,77,17,000

మండలంలో 6520 మంది పించన్‌దారులకు 4 కోట్ల 42 లక్షల 2500

- ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని 19 పంచాయతీలకు చెంది6520 మందిపింఛన్దారులకు4 కోట్ల42 లక్షల2500 అందజేయనున్నట్లు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తెలిపారు. జూలై1 సోమవారం ఉదయం 6 గంటల నుండి సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది లబ్ధిదారులు ఇంటి వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ వృద్ధులకు, వితంతువులకు 7000, దివ్యాంగులకు 6000, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 10000 అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఏడుగురు క్లస్టర్ సూపర్వైజర్లు పర్యవేక్షణలో పింఛన్ పంపిణీ జరుగుతుందన్నారు. పింఛన్ లబ్ధిదారుడు కు నగదుతో పాటురశీదు, సీఎం సామాన్య పించన్ దారులను ఉద్దేశించి పంపించిన సందేశం అంద చేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజు 100% లబ్ధిదారులకు పింఛన్ పంపిన జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

లబ్బర్తిలో ఎమ్మెల్యేచే పింఛన్ పంపిణీ

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్: మండలంలోని లబ్బర్తి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రారంభించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఇంటింటికి తిరిగి పింఛన్ ఇచ్చే కార్యక్రమం. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానుందని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమానికిమండల టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలన్నారు.

అల్లూరి జీవిత చరిత్రపై చిత్రలేఖనం పోటీలు

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన జీవిత విశేషాలను వివరిస్తూ పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్లూరి జీవిత విశేషాలను విద్యార్థులకు పరిచయం చేయడానికి చిల్డ్రన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని, వేసవి సెలవులలో విద్యార్థులకు అనేక అంశాలలోశిక్షణఇచ్చారని తెలిపారు .అలాగే అల్లూరిసీతారామరాజుజీవిత విశేషాలను వివరించడానికి వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలు పెట్టడం మంచి పరిణామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గునూరి రమణ, దుంగల శ్యామ్ కుమార్ స్వామి, ఉపాధ్యాయులు తాడిగడప సుబ్బారావు, చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, మణికంఠ, పూజిత, సూర్యశ్రీ, సాయి, కూనిరెడ్డి పవన్, రేణుక, నేహ, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ప్రతి జన సైనికుడు పాల్గొనాలి

- జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట,మేజర్ న్యూస్ : నేడు జరగబోయే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ప్రతి జన సైనికుడు పాల్గొనాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు.

ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో పింఛన్లు పెంపుదల చేస్తామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెరవేర్చిందన్నారు.అవ్వ,తాతలకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచడం జరిగిందని ఏప్రిల్, మే, జూన్ కలిపి జూలైలో రూ.7వేలు ఇవ్వడం జరుగుతుందని దివ్యాంగులకు రూ.6 వేలు పెంచారన్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు జనసైనికులు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని తుమ్మలపల్లి రమేష్ సూచించారు.

నియోజకవర్గంలోని 4 మండలాల్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని తుమ్మలపల్లి రమేష్ స్పష్టం చేశారు.

ప్రతి వైద్యుడు డాక్టర్ రాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి - డా. ఐ.వి.రావు

కాకినాడ, మేజర్‌న్యూస్ : వైద్య వృత్తిలో ఉన్న ప్రతిఒక్కరూ డాక్టర్ రాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంతి ఉపకులపతి డాక్టర్ ఐ.వి. రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కాస్మోపాలిటిన్ క్లబ్ వెలుగు సూర్యారావు సెంటినరీ బ్లాక్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం మరియు చార్టెడ్ అకౌంట్‌డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సమావేశానికి మైలవరపు సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఐ.వి. రావు మాట్లాడుతూ అవయవ దానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను లయన్స్ క్లబ్బులు నిర్వహించడం ద్వారా ఆపదలో ఉన్న అనేకమందికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని అన్నారు. ఈ అంశంపై గతంలో డాక్టర్ బాదం బాలకృష్ణకు చేసిన సూచనకు స్పందించి ఆర్గానిక్ డొనేషన్ విభాగాన్ని నగరంలో ఏర్పాటు చేయడం ద్వారా ఎంతోమందికి ప్రాణదానం చేశారని గుర్తు చేశారు. లయన్స్ ఏలైట్ క్లబ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టిని సారించాల్సిందిగా కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలలో మృతి చెంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుండి అవయవాలను సేకరించడం ద్వారా రోగులకు పునర్జన్మ నివ్వడం జరుగుతుందని వివరించారు. దీనిపై సభ్యులు ప్రత్యేక దృష్టి సాధించాల్సిందిగా కోరారు.డాక్టర్స్ డే ప్రాముఖ్యతను క్లబ్బు కార్యదర్శి కేంద్ర ప్రభుత్వ జాతీయ జల విజ్ఞాన సంస్థ సైంటిస్ట్ కె.వి.ఆర్. వరప్రసాద్ ప్రసంగిస్తూ డాక్టర్ బి.సి. రాయ్ వైద్య రంగంలో చేసిన విశేష సేవలను ప్రస్తావించారు. ఆంధ్ర బీసీ రాయిగా డాక్టర్ ఐ.వి. రావు ప్రసిద్ధి చెందారని, వారిని ఈరోజు సత్కరించుకోవడం గొప్ప విషయంగా కొనియాడారు. వైద్య రంగంలో ఎంతో విశేష కృషి చేస్తున్న ప్రముఖ వైద్యులు అందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి లయన్స్ ఎలైట్ క్లబ్ తరఫున ఘనంగా సత్కరించుకోవడమే కాక చార్టెడ్ అకౌంట్ డే సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సీనియర్ సభ్యులు ప్రముఖ ఆడిటర్ తాళ్లూరి శ్రీనివాసరాజును ఇదే వేదికపై సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి నెల గ్రామీణ ప్రాంతాలలో వైద్య వైద్య శిబిరాలను నిర్వహించాలన్న ఆలోచన ఉందని వాటికి వైద్యులందరూ సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా డాక్టర్ ఐ.వి. రావును పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విశ్వేశ్వరరావు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇదే వేదికపై డాక్టర్ ఎం.బి.ఆర్. శర్మ, డాక్టర్ గొడవర్తి రామమోహన్, డాక్టర్ వాడ్రేవు రవి, డాక్టర్ ఎం.పి.ఆర్. విటల్, డాక్టర్ డాక్టర్ రావుల శ్రీరామ్, డాక్టర్ హైమా ప్రసాద్, డాక్టర్ అరుణ్, డాక్టర్ సురభి సాయి, డాక్టర్ పి.శివ గణేష్, ప్రభుతులను సత్కరించి ప్రత్యేక జ్ఞాపకం అందజేయగా వెంకట దుర్గ సారీ సెంటర్ అధినేత సుబ్బారావు సన్మాన గ్రహీతలు అందరిని ప్రత్యేక శాలువాతో సత్కరించి మేమేంటో బహూకరించారు.కార్యక్రమంలో క్లబ్ పూర్వాధ్యక్షులు బడే గోవిందరావు, కటకం శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీనివాసరావు, కిషోర్ కుమార్, ఆర్.పి.ఆర్. విటల్, రంగాపట్ల శ్రీనివాస్, సాగర్, పిరాడి మంగరాజు, మాండలిక వెంకట శాస్త్రి, సత్తిరెడ్డి, రాఘవరావుతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు అవకతవకలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి

- ముంపును శాస్త్రీయంగా నిర్ధారించండి - గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్ట్ అవకతవకలపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలనిగిరిజన సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మండల కేంద్రమైన రాజవొమ్మంగిప్రజా సంఘాల కార్యాలయంలో గిరిజన సంఘం రంపచోడవరం జిల్లా అధ్యక్షులు ఈ సిరిమల్లె రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన గిరిజన సంఘం సమావేశంలో లోతా రామారావు మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్మాణంలో చోటు చేసుకున్న అవకతవకలపై ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని,అలాగే నిర్వాసితులకు పరిహారం చెల్లింపు,పునరావాసం కల్పించడానికి తక్షణ ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించాలని కోరారు. దశలతో నిమిత్తం లేకుండా ఒకేసారి ఆర్‌అండ్‌ఆర్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు,పోలవరంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలో ప్రాజెక్టు నిర్మాణానికి సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పరిహారం, పునరావాసం గురించి ప్రభుత్వాలు ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలకు సంబంధించిన వివరాలు సమగ్రంగా లేవన్నారు, గడిచిన పదేళ్లుగా నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా పునరావాసం కల్పించకపోవడంతోపాటు, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో కనీస అభివృద్ధి లేక త్రిశంకుస్వర్గం మాదిరి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు, ప్రాజెక్టు అంచనాల్లో లక్షాఆరువేల కుటుంబాలు నిర్వాసితులు అవుతారని పేర్కొనగా సామాజిక ఆర్థిక సర్వే పేరిట దాన్ని 96,660కి కుదించడం దారుణమని పేర్కొన్నారు,ఇప్పటి వరకూ మొదటిదశ పేరుతో 20 వేలమందిని గుర్తించి అరాకొర ప్యాకేజీ అమలు చేయగా సిపిఎం,గిరిజన సంఘాలు రాష్ట్రవ్యాప్త ఉద్యమం తరువాత కాంటూరు లెక్కలు మార్చకుండానే మరో 30 వేల కుటుంబాలు చేరుస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు,ఈ లెక్కలకూ, శ్వేతపత్రం లెక్కలకూ పొంతన కుదరడం లేదని పేర్కొన్నారు,దశలతో నిమిత్తం లేకుండా ఒకేసారి నిర్వాసితులందరికీ పూర్తిస్థాయి పునరావాసం కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు,నిజానికి ఏళ్లు గడుస్తుంటే జనాభా పెరుగుదల,వయస్సు పెరగడంతో పద్దెనిమిదేళ్లు దాటిన వారి సంఖ్య కూడా పెరుగుతుందని తెలిపారు. కానీ బాధితుల సంఖ్యను తగ్గించడం నిర్వాసితుల పట్ల అమానుషత్వమేనని పేర్కొన్నారు,2022 వరదల్లో ఊళ్లకు ఊళ్లు గోదాట్లో మునిగిపోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాఫర్‌డ్యాం నిర్మాణం అనంతరం ఎన్ని అడుగుల మేర నీరు నిలిచింది,ఎన్ని అవాసాలు మునిగిపోయాయన్నది లెక్కతీయాలని కోరారు,ఆ ప్రాతిపదికగా ముంపు గ్రామాలను ప్రకటించాల్సి ఉందన్నారు,గతంలో చేసిన కాంటూరు లెక్కలు తప్పని గోదావరి వరద ముంపు తేల్చిందని,ముంపును శాస్త్రీయంగా నిర్ధారించడానికి తిరిగి సర్వే చేపట్టాలని కోరారు,ఆగస్టు నెలలో గోదావరికి వరదలచ్చే ప్రమాదమున్నందున పరివాహక గ్రామాల ప్రజలు ముంపు బారిన పడతారని, వారి భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, ఆదివారం అంతర్జాతీయ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చి నాలుగు రోజులపాటు ప్రాజెక్టును పరిశీలించి, ఎగువ,దిగువ కాపర్ డ్యాములు,డయోఫ్రమ్ వాల్,ప్రధాన డాం నిర్మాణ ప్రాంతాలపై ఫోకస్ చేసి,జల సంఘం నిపుణులు, అధికారులతో రెండు రోజులపాటు చర్చించి నివేదికను అందించనున్న నేపథ్యంలో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కావడానికి, ప్రజాధనం దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తరుపున డిమాండు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఆవుల ధర్మారెడ్డి,గడుతూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 5 గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన - ఎంపిడిఓ

అల్లవరం,మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ నిమిత్తం అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు సోమవారం మండలంలోని డి.రావులపాలెం, దేవగుప్తం, ఎంట్రికోన, అల్లవరం, కోడూరుపాడు లలో ఉదయం 9 గంటల నుండి పర్యటిస్తారు. ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారు. అందువలన మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, నాయకులు, అభిమానులు ఎంఎల్‌ఏ పర్యటనలో పాల్గొనాలని కోరడమైనది. మండలంలోని మొత్తం 9517 పింఛన్లు సచివాలయం సిబ్బంది ద్వారా సోమవారం ఉదయం 5 గం నుండి పంపిణీ చేయడం జరుగుతుంది. దివ్యాంగులకు రూ.6000, ఇతరులకు రూ.7000 ఇవ్వడం జరుగుతుంది ఇందుకోసం ఇప్పటికే నగదు బండిల్స్ గా చేయడం జరిగింది. పింఛను సొమ్ముతోపాటు ముఖ్యమంత్రి లేఖ కూడా లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ లేఖలు ఆదివారం అమలాపురం నుండి అన్ని సచివాలయాలకు పంపడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.